భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి

శ్రావణమాసం ప్రత్యేక పూజలు


నాగుల కట్ట వద్ద పూజలు చేసిన భక్తులు


హెచ్‌బీకాలనీ కట్టమైసమ్మ ఆలయంలో..


మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆలయ కమిటీ సభ్యులు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ సత్యదేవుని ఆలయంలో రాజేందర్ నగర్‌లోని నాగదేవత ఆలయంతో పాటు వివిధ ఆలయాల్లో నాగ పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు బారులు తీరి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

కుషాయిగూడ: నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం హెచ్‌బీకాలనీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

అల్వాల్: నాగులపంచమి పర్వదినం సందర్భంగా అల్వాల్‌లో ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

గౌతంనగర్: నాగుల చవితి సందర్భంగా గౌతంనగర్ డివిజన్ వెంకటాద్రినగర్ నాగదేవత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ బీ–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, నాయకులు జీఎన్‌వీ. సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, ప్రవీణ్, ఫరీద్, సయ్యద్, కొండల్‌గౌడ్, నాగేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, శోభ, ప్రభావతి, సుజాత, రాజు, శంకర్, శ్రీనివాస్‌యాదవ్, వినోద్‌యాదవ్, బాలరాజుయాదవ్, ఆగమయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం విశేష పూజలు

రామంతాపూర్: నెహ్రూనగర్‌లోని బద్ది పోచమ్మ దేవాలయం గోకుల్‌నగర్‌లోని ఊర పోచమ్మ దేవాలయంలో సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు భారీ ఎత్తున కుంకుమార్చన, అభిషేకం చేశారు. ఈ సందర్భంగా బద్ది పోచమ్మ దేవాలయ ప్రధాన అర్చకులు వేదాంతం సాయికిరణ్ మాట్లాడుతూ.. శ్రావణ శుక్రవారం రోజు అమ్మవారిని ఆరాధిస్తే సిరి సంపదలు మనస్సుకు శాంతి కలుగుతాయన్నారు.

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ యాదవనగర్‌లోని వినాయక ఆలయంలో అమ్మవారిని విశేష పుష్ప అలంకరణ చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు.

బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాంబదేవి అమ్మవారిని శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా 1,116 చీరలతో అలంకరించారు. నాగుల పంచమి కావడంతో భక్తులు నాగదేవతలకు క్షీరాభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. శ్రావణమాసంలో అమ్మవారిని మనసారా పూజిస్తే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరి సంపదలు చేకూరుతాయన్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, శ్రీనివాస్, కోశాధికారి రమేష్, శ్రీనివాస్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్‌శర్మ పాల్గొన్నారు.


అమ్మవారి దర్శనం


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



బడ్జెట్‌లో కార్మిక రంగానికి అన్యాయం


నాచారంలో నిరసన చేస్తున్న సీఐటీయూ నేతలు


ఉప్పల్‌లో ..

మల్లాపూర్: కేంద్ర బడ్జెట్‌లో కార్మిక రంగానికి అన్యాయం జరిగిందని మేడ్చల్ జిల్లా సీఐటీయూ కార్యదర్శి గణేష్ ఆరోపించారు. కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నాచారం పారిశ్రామికవాడలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. కార్మికులకు రూ.9 వేలు ఇవ్వాలని, కార్మిక సంఘాలు కోరిన ఇవ్వలేదన్నారు. ప్రవేటీకరణను ఆపాలని, నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని కోరారు. బాబు, అంజయ్య, సునీల్, లింగయ్య, వెంకన్న, భాస్కర్, లక్ష్మీ, జాన్సీ, ప్రమీల, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ : కేంద్ర ప్రభుత్వ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, బడ్జెట్‌ను నిరసిస్తూ 'క్విట్ ఇండియా డే' సందర్భంగా సీఐటీయూ సర్కిల్ అధ్యక్షుడు జె. వెంకన్న, మహిళా నాయకురాలు వినోద ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కార్పొరేటర్ శక్తులకు అనుకూలంగా, కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, బొగ్గు గనుల వేలం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించొద్దని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు భీష్మాచారి, ఉపేందర్, వెంకటేష్, ఎస్. రవి, ఎల్లయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డీసీతో ఐలా ప్రతినిధుల సమావేశం

రూ. కోటి 36 లక్షల గ్రాంట్ అందజేత



కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడ సమీప కాలనీల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన అంశాలపై శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుందొరెడ్డితో చర్లపల్లి ఐలా చైర్మన్ జక్క రోషిరెడ్డి, కమిషనర్ ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ సమీప కాలనీల్లో పారిశుద్ధ్యం, వసతుల కల్పనపై దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో నివసించే వారి జీవనస్థితిగతుల్లో మార్పుతో పాటుగా పర్యావరణాన్ని మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. డంపింగ్ ప్రభావిత ప్రాంతాలను గుర్తించామన్నారు. ఫేజ్–1 సమీపంలోని హెచ్‌సీఎల్ కాంపౌండ్, ఫేజ్–3 భరత్‌నగర్, ఫేజ్–4 పుకట్‌నగర్, ఫేజ్–2 చక్రిపురం టూ గోల్డ్‌స్టోన్ వరకు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై డీసీ సానుకూలంగా స్పందించారు. అనంతరం జీహెచ్‌ఎంసీకి ఐలా ఇవ్వాల్సిన వాటా రూ. 1,36,04825 గ్రాంట్‌ను డీసీకి అందజేశారు. ఈఈ హరిలాల్, ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఏఈ కీర్తి, ఐలా జాయింట్ సెక్రటరీ హనుమాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ విభాగానికి జీహెచ్‌ఎంసీ నోటీసులు !

మల్కాజిగిరి: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో గత ఐదు రోజులుగా స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ప్రధాన రహదారుల పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లపై నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, చెత్తా చెదారం పేరుకుపోవడంతో కాలనీవాసులతో పాటు కార్పొరేటర్లు డీసీకి ఫిర్యాదు చేశారు. విషయం ఉన్నతాధికారులకు తెలియడంతో జీహెచ్‌ఎంసీ కమిషనర్ సైనిక్‌పురి డివిజన్ డీఈకి నోటీసులు జారీ చేశారు. విద్యుత్ విభాగానికి నోటీసులు జారీ చేయడంతో ఉన్నతాధికారులు మల్కాజిగిరి డివిజన్ విద్యుత్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

జ్యూట్ బ్యాగుల పంపిణీ

మల్లాపూర్: నాచారంలోని సాధన మానసిక దివ్యాంగుల పాఠశాలలో సినీహీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరం, అనంతరం అన్నదానం చేశారు. విద్యార్థులకు సిల్క్ జూట్ బ్యాగ్‌లను అందజేశారు. మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజు, మధు, అనిల్, సాయిప్రసాద్, శ్రీధర్, గురు, ఆదిత్య, చరణ్, సాయికుమార్, స్నేహిత, పాషా, శ్రీకాంత్, జావీద్, రాజు, కమల్, సెబాస్టన్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని కార్తికేయ నగర్‌కాలనీలో రోడ్డు నెంబర్‌– 10లో అసంపూర్తి రోడ్డు తమకు వద్దంటూ.. కార్తికేయనగర్ కాలనీ వాసులు నిరసన చేపట్టారు. దీంతో రోడ్డు పనులను నిలిపేశారు. వర్షం వస్తే ఇళ్లలోకి వరదనీరు వచ్చి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు పనులను పూర్తిచేసి సమస్యను పరిష్కారించాలని కోరుతున్నారు.

మహిళ మృతికి కారణమైన ఆసుపత్రి సీజ్


నోటీసులు అందజేస్తున్న జిల్లా వైద్యాధికారి రఘునాథ్‌స్వామి

మల్లాపూర్: నాచారంలోని రాఘవేంద్రనగర్ శివ ఆసుపత్రి (ప్రైవేట్) సీజ్ చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి తెలిపారు. ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా.. బండి సంధ్య అనే మహిళ మృతి చెందారన్న ఫిర్యాదుపై విచారణ నివేదిక ఆధారంగా శుక్రవారం సీజ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. నగరంలోని నాచారం, రాఘవేంద్ర నగర్ శివ ఆసుపత్రిలో వైద్య బృందంతో కలిసి ఆరోగ్య సౌకర్యాలను పరిశీలించామన్నారు. సీఈఏ చట్టం ప్రకారం తీవ్రమైన నియంత్రణ ఉల్లంఘనలు, కార్యాచరణ లోపాలు ఉండటంతో శివ ఆసుపత్రిని సీజ్ చేశామని ప్రకటించారు. ప్రజారోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే శివ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు, పిడియాట్రిక్స్, సర్జరీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డీ ఎకో, ఎక్స్–రే, క్లినికల్ పాథాలజీ ల్యాబ్, మూత్రపిండ శస్త్రచికిత్సలు, టీకా వంటి సేవలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, మల్లాపూర్ ఆసుపత్రి డాక్టర్లు వినోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫలహార బండ్ల ఊరేగింపు


ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి


ఊరేగింపును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. శుక్రవారం ఉదయం వరకు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల దరువులతో వీధులన్నీ మార్మోగాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాశీ పట్టణం నుంచి వచ్చిన అఘోరాలు అమ్మవారి ఘటం వద్ద నిర్వహించిన పూజలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విజయవాడ నుంచి వచ్చిన కళాకారులు, పలు దేవతామూర్తుల వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. పరమేశ్వర్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహార బండి ఊరేగింపును ప్రారంభించారు. స్థానిక బీఆర్‌ఎస్ నేత బింగి ఈశ్వర్‌గౌడ్, బీజేపీ నేత బోరంపేటి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్ : విద్యుత్ మరమ్మతుల కారణంగా బోడుప్పల్‌లో పలు కాలనీల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మైలారం స్వామి ఓ ప్ర కటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాయినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని భవానీకాలనీ, యాదవబస్తీ, మనసాని కాలనీ, మారుతీనగర్, ఎస్‌బీఆర్ కాలనీ, పీఎస్‌ఆర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రెడ్డీస్ కాలనీ, మణికంఠనగర్, లెక్చరర్స్ కాలనీ, తారపురికాలనీ, శుభోదయ కాలనీ, యాదగిరి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు వివేకానందనగర్, శ్రీలక్ష్మినగర్, గ్రీన్‌సిటీ కాలనీ, భీమ్‌రెడ్డికాలనీ, ఎస్‌బిఎస్ కాలనీ, వెంకటసాయినగర్, శివపురి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కుషాయిగూడ : చర్లపల్లి సబ్‌స్టేషన్–2 పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ పృథ్వీరాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగారం 11 కేవీ ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, చక్రిపురం, కట్టింగ్‌కాలనీ, టీచర్స్‌కాలనీ, మారుతీనగర్, మధురానగర్, ద్వారకపురి కాలనీల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ ఉండదని వినయోగదారులు సహకరించాలని కోరారు.

ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ సీహెచ్. అర్చన తెలిపారు. గాంధీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని గాంధీనగర్, ప్రగతినగర్, చందన్‌బాగ్, బోడెబండ, అంబనగర్, గాయత్రినగర్, ఎంజే కాలనీల్లో ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

బోడుప్పల్ : విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ సూర్యహిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్యహిల్స్, నవోదయ కాలనీ, హేమానగర్, న్యూ రాంనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2 గంటల వరకు వాసవినగర్, మల్లయ్యనగర్, రెడ్డి కాలనీ, సప్తగిరి హిల్స్, తిరుమల మెడోస్, గాయత్రీహిల్స్ విద్యుత్‌సరఫరా ఉండదన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్–1లో శుక్రవారం రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి మొదటి బోనం సమర్పించారు. మల్లేష్, చిత్తయ్య, నర్సింగరావు, సదానందం, శంకర్, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



మల్లాపూర్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు నరేష్ అన్నారు. శుక్రవారం నాచారం అకాడమీ హైట్స్ పబ్లిక్ స్కూల్లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్స్‌కి బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలో చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను ఇనుమడింపజేయడం వల్ల భవిష్యత్తులో ప్రతి విద్యార్థి గొప్ప నాయకుడిగా ఎదిగి దేశాన్ని పాలించగల్గుతారన్నారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్. శివకుమార్, కరస్పాండెంట్ సీహెచ్. కల్పన, ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం అరుణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పార్టీ నామినేటెడ్ పదవుల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు ప్రాధాన్యం ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నేతలు కిషోర్, అశోక్, శివ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షమే కాంగ్రెస్ లక్ష్యం

మల్కాజిగిరి: దేశంలో ప్రజల పక్షాన నిలబడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. యూత్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైనంపల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి యూత్ విభాగం కీలకమైందని, పార్టీకి కష్టకాలంలో కూడా యూత్ విభాగం నిలబడి పనిచేసిందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుపుల జయంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరై ఆవిష్కరించిన అనంతరం మొక్కలను నాటారు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్, బాలరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రూపేందర్‌రెడ్డి, దేవేందర్, పర్వతాలు, జానీ, రాంపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ


వినాయక్‌నగర్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి


మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్రవణ్

రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, శేఖర్ బస్తీ, డిమార్ట్ మెట్ల గల్లి వీధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగమణి, పారిశుద్ధ్య విభాగం డీఈ చందనలతో కలిసి మొక్కలు నాటారు. జలమండలి మేనేజర్ రవీందర్, హార్టికల్చర్ డీఈ నర్సింహారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మౌలాలి: ఆర్టీసీకాలనీ పార్కులో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, కాలనీవాసులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగారావు, డివిజన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, జహంగీర్‌లు పాల్గొన్నారు.

◆ వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్, శ్రీసాయినగర్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాగరాజు, యూసీడీ రాములు, వెంకటేష్, ఎస్ఎఫ్‌ఏ సంగీత, జవాన్ శ్రీకాంత్, కాలనీవాసులు శ్రీధర్, ఉపేందర్, అర్పీ ఉమ, మహేష్, రాజేష్, ఉదయ్, బీజేపీ నేతలు సాయి, సురేష్ పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ..

మల్కాజిగిరి: ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సర్దార్ పటేల్‌నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన ఉన్న చెత్తను తొలగించడంతో పాటు కాలనీవాసులకు మొక్కలను పంపిణీ చేశారు. ఎస్‌ఎఫ్‌ఏ గిరి, సీఓ లక్ష్మి, సరిత, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్: అల్వాల్ డివిజన్‌లో గ్రీన్ అవేర్‌నెస్ ర్యాలీలో డీసీ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ విజయశాంతిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో..

కుషాయిగూడ: కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందొరెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వ్యక్తిగతంగా శుభ్రత పాటించినప్పుడే స్వచ్ఛత సాధ్యమవుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ, పీవో దామోదర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ సుధాకర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, డీసీ ముకుందొరెడ్డి


మొక్కలు నాటుతున్న మేయర్ అజయ్‌యాదవ్

ఉప్పల్: పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎన్‌జీఆర్ డైరెక్టర్ డా. ప్రకాష్‌కుమార్ అన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి ఎన్‌జీఆర్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, విరివిగా మొక్కలు నాటడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని సూచించారు. ప్రతి ఒక్క పౌరుడు విధిగా ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్: పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో శుక్రవారం 7, 14, 21 డివిజన్‌లలో చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన జీవనం కోసం మన చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్త చెదారాన్ని రోడ్లు, ఖాళీ స్థలాల్లో వేయకుండా స్వచ్ఛ సర్వేక్షణ్ ఆటోలకు అందించాలన్నారు. పచ్చదనం వెల్లువెరిసేలా బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మొక్కలు నాటుతున్నామని, నాటిన ప్రతి మొక్కను బతికించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు కాటపల్లి లతారాంచంద్రారెడ్డి, కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, భూక్యా సుమన్‌నాయక్, కొత్త చందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తి మోసం చేశాడని మనస్తాపంతో..

వ్యక్తి ఆత్మహత్య


ఆంజనేయులు (ఫైల్)

అల్వాల్: ఇళ్ల విక్రయించిన డబ్బుల విషయంలో మధ్యవర్తి మోసం చేశాడనే మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ కాలనీలో నివాసముండే ఆంజనేయులు (46) తన అత్త లక్ష్మికి చెందిన ఇంటి స్థలం జవహర్ నగర్‌లో ఇటీవల విక్రయించారు. ఇంటికి సంబంధించిన డబ్బుల విషయంలో జవహర్‌నగర్‌కు చెందిన కొండల్ ముదిరాజ్ మధ్యవర్తిగా ఉన్నాడు. ఈ విషయమై ఈనెల 6న ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తనను మోసం చేయడంతో పాటు బెదిరిస్తున్నాడని జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసి, మచ్చబొల్లారం మధురానగర్‌లోని తన ఇంట్లో గురువారం యాసిడ్ తాగాడు. ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.